బహుశః యీ వారంలో ఆపరేషన్ జరుగుతుంది. నువ్వేం భయపడకు. ఆపరేషన్ అయిపోగానే నా బాధలన్నీ తగ్గిపోతాయి. ఒక్క నెల రోజులలో ఆరోగ్యంగా తిరుపతిలో అడుగు పెడతాను.

ఇక్కడి ఆస్పత్రి గురించి ఏం రాయను? రోజంతా సముద్రపు గాలి చల్లగా వీస్తుంది. ప్రశాంతమైన రాత్రి సమయంలో సముద్రపు ఘోష నక్షత్రాల నృత్యానికి సాగరం పాడే పాటలా వుంటుంది.

జీవితం. నా కడుపులో బాధ గుర్తుకే వచ్చేవి కావు.

ఎలా వున్నారు మీరంతా? రామచంద్ర విన్ను కలుసుకున్నాడా? నేను రైలెక్కుతూ వుంటే అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. పిచ్చివాడు.

పెద్దన్నయ్య సెలవు పెట్టి వదినతో కలకత్తా నించి వచ్చాడు.

నాన్నగారు యిక్కడ క్రొత్త యిల్లు కడుతున్నారు. తెలుసు కదా? ఇంటి పనులకి నా జబ్బు అడ్డం. పాపం అటు

**సుఖప్రదమైన వర్తమానం, బంగారంలాటి భవిష్యత్తును జీవితం మోసంచేస్తే చిరునవ్వుతో ఓడిపోగలిగేశక్తి ఎందరికుంటుంది? వారు చనిపోరు, ప్రకృతిలో కలిసిపోతారు.**

కాని నాకు తిరుపతి ఆస్పత్రే బాగుంది. రోజూ నా కోసం మీరందరూ వచ్చేవారు. ఎంత మంది స్టూడెంట్స్ వచ్చే వారు! "మిస్, మీకు తొందరగా బాగైపోవాలని మేం ఏడుకొండల వాడిని ప్రార్థిస్తాం!" అంటూ వాళ్ళు చెప్పేటప్పుడు నా మనసంతా ప్రేమతో కృతజ్ఞతతో నిండిపోయేది. మీ అందరికి నేనంటే అంత అభిమానం ఎందుకు?

రోజూ సాయంత్రం కోసం మీ రాక కోసం ఎదురుచూస్తూ వుంటే, ఆస్పత్రి యిల్లు యిటు ఆస్పత్రి. ఒక పదిహేను రోజులలో యిల్లు పూర్తవుతుంది గృహప్రవేశం నాటికి నేనూ ఆరోగ్యంగా వుంటాను. అందరం సరదాగా క్రొత్త యింట్లో ప్రవేశించాలి.

ఆపరేషన్ అవగానే మళ్ళీ రాస్తాను. నువ్వు మాత్రం వారానికి రెండు ఉత్తరాలైనా రాయాలి. తక్కిన మన స్నేహ బృందాన్ని అడిగానని చెప్పు.

రోజూ మీరు డాబా ఎక్కి సూర్యాస్తమయం చూస్తున్నారా? సాయంత్రం ఆరు

గంటల రైలు అలా దూర దూరంగా చీకటిలోకి వెళ్ళిపోతూ వులటే నేను జ్ఞాపకం వస్తానా? నాకా రైలు శబ్దంలో సంగీతం యిప్పటికీ వినిపిస్తోంది.

ప్రేమతో,

చిత్ర."

## 2

విశాఖ

25-9-68

"నిర్మలకి,

నీ వుత్తరాలు అందాయి. పదిహేను రోజుల క్రిందట 'లాప్రొటమీ' జరిగింది. అంటే జబ్బు ఏమిటో తెలుసుకోవడానికి కడుపు ఓపెన్ చేసి చూశారు. ఆపరేషన్‌కి పద్దెట్టు కుట్లు పడ్డాయి. ఓవరీలో ట్యూమర్ వుందిట. చాలా మట్టుకు ఆ కాయాని తీసేసారు. కాని యింకా కొంచెం వుండి పోయింది. పూర్తిగా తీసేయడానికి యీ ఆస్పత్రిలో సాధ్యం కాదుట. హైద్రాబాద్ తీసుకెళ్ళమన్నారు.

అన్నయ్యా, వదినా, నేమా ఎల్లుండి బయలుదేరి హైదరాబాద్ వెళుతున్నాం. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటే బాగై పోతుందిట. జబ్బు గురించి నాకు బాగా వివరాలు తెలియవు. అన్నయ్య నాకు సమంగా ఏదీ చెప్పటం లేదు. ఏదో క్రొత్త రోగం అంటాడు. మందులు పెరిగినకొద్దీ క్రొత్త క్రొత్త రోగాలు వస్తున్నాయి కదూ?

నువ్వు తిరుపతి విశేషాలు రాయి. కొండమీద వర్షం చూస్తుంటే నేనే జ్ఞాపకం వచ్చానా? వర్షం తగ్గాక, తెల్లటి మేఘాలు కొండ మీద నడిచి షికారు వెళ్ళాయా? కొండ మీదికి పరిగెట్టి ఆ తెల్ల మేఘాలు పటుకోవాలనిపిస్తుంది కదూ?

రామచంద్ర వుత్తరం రాశాడు—ఈ వూరు వచ్చి నన్ను చూస్తానని. హైదరాబాద్ వెళుతున్నాననీ, ఇక్కడికి రావద్దనీ రాశాను.

హైదరాబాద్ నుంచి ఎడ్రస్ యిస్తూ మళ్ళీ వుత్తరం రాస్తాను నువ్వేం గాభరా పడకు. క్రొత్త సంవత్సరానికి మళ్ళీ తిరుపతిలో నీ సమక్షంలో వుంటాను.

ప్రేమతో,

చిత్ర."

## 3


హైదరాబాద్

15-10-68

ప్రియ నిమ్మికి,

మేం హైదరాబాద్ వచ్చాం ఇక్కడ ఆస్పత్రిలో కాన్సర్ వార్డులో చేరాను. అన్నయ్యా వాళ్ళూ నాకు కాన్సర్ అని చెప్పనే లేదు. భయపడిపోతాననుకున్నారు. "ఏంరా అన్నయ్యా, నాకు కాన్సర్ అని చెప్పలేదేం?" అంటే—

"నీ ముఖం, నీకు కాన్సర్ ఏమిటి?




నర్సింగ్ కోర్సింకా, పూర్తికాలేదా నర్స్!"

——"——.. ఫర్మాయిటర్ సర్కార్.. –

ఏదో అనుమానం తీర్చుకోడానికి యిక్కడికి వచ్చాం. నువ్వేం మనసులో పెట్టుకోకు. అనుమానం తీర్చేసుకుని వెళ్ళిపోదాం!" అంటాడు.

అన్నయ్యని చూస్తే జాలి వేసింది.

ఇక్కడికి వచ్చాక యూరిన్ పాస్ అవక కష్టం కలిగేది. పొత్తికడుపులో ఆపరేషన్ చేసి, యూరిన్ పాస్ చెయ్యడానికి యూరినరీ బ్లాడర్ లోకి ట్యూబ్ పెట్టారు. దీన్ని "సూప్రా ప్యూబిక్ సిస్టాస్టమీ" అంటారుట. మనకి యివన్నీ క్రొత్త పేర్లు కదూ? ట్యూబ్ కోసం పొత్తికడుపులో రంధ్రం చెయ్యవలసి వచ్చింది. ట్యూబ్ క్లిప్‌తో సహా పైకి వేలాడుతూ వుంటుంది. చీరా అదీ కట్టుకో వచ్చును. కాని ట్యూబ్ కొంచం చికాకుగానే వుంది.

ఇక్కడి డాక్టర్లూ, నర్సులూ ఎంతో మంచివాళ్ళు. నాకు పెళ్ళి జరిగినా పిల్లలు పుట్టే అవకాశం లేదుట. పోనీలే, నా టెక్నికల్ వుద్యోగం వుంది గా! అందమైన అమ్మాయిల ముఖాలు చూసేస్తూ గడిపేయ వచ్చును. జీవితంలో అనుభవించడానికి ఎన్ని లేవు? నిమ్మీ! నాకు

యిప్పుడుచనిపో వాలని లేదు. ఈ అందమైన లోకాన్ని, సూర్యోదయం, వర్షం పువ్వులూ, వల్లటి ఆకాశంలో మెరిసే నక్షత్రాలూ - యివన్నీ వదిలి ఎలా వెళగలను? నాకెన్నో ప్లాన్స్ వున్నాయి. పెళ్ళి చేసుకుని యింకొకడి జీవితాన్ని దుఃఖమయం చెయ్యను. పెళ్ళి కాకపోతేనేం? ఒక బాబునీ, పాపనీ పెంచుకుంటాను.

రామచంద్రకీ యీ రోజే రాస్తున్నాను. నా వుత్తరం చదివి తను చాలా బాధ పడతారు.

నువ్వు వుత్తరాలు రాస్తూ వుండు. రోజూ ఉత్తరాల కోసం ఎదురు చూస్తూ వుంటాను. ట్రీట్ మెంట్ మొదలు పెట్టగానే మళ్ళీ రాస్తాను. నువ్వేం బాధ పడకు. నేను ఆరోగ్యంగా అయిపోతాను.

చిత్ర.

## 4

హైదరాబాద్
25-10-68

విమ్మీకి,

నీ ఉత్తరాలు అందాయి. నువ్వు ఎంతో ఆతృతగా నా ఉత్తరం కోసం ఎదురు చూస్తూ ఉంటావని తెలుసును. నా కోసం దేముడికి మొక్కుతున్నావా? నాకు బాగైపోతే నడచి కొండ ఎక్కుతావా? నేనూ నీతో వస్తాను. దారి పొడుగునా పాటలు పాడుకుంటూ, సుప్రభాతం చదువుతూ సరదాగా వెళ్ళవచ్చును. తెల తెలవారుతూ వుంటే కొండమీద చెట్లలో పక్షుల కిలకిలలు ఎంత బాగుంటుంది! లోయలోకి చూస్తూ కొంతసేపు విశ్రాంతి తీసుకుందాం. భగవంతుడు యీ లోకాన్ని ఎందు కింత అందంగా సృష్టించాడు?

ఈ మధ్యే మూడు రోజుల క్రిందట నించి నాకు ట్రీట్ మెంట్ ప్రారంభించారు—రేడియో థెరపీ మొదలుపెట్టిన రోజు కొద్దిగా మత్తుమందు యిచ్చారు. రేడియమ్ బాక్సుని యీ బ్రెస్ట్ లో పెట్టారు. ఇవాళ మళ్ళీ అవి రిమూవ్ చేసేశారు. లోపలికి పెట్టినపుడూ, తీసివేసినపుడూ మత్తు యివ్వడంవల్ల, నిజంగా నాకు ఏం చేశారో తెలియనేలేదు. బాధ కూడా అనిపించలేదు. ఈ రేడియంవల్ల లోపల మిగిలిపోయిన కాన్సర్ మాడిపోతుందట.

నేను యిప్పుడు లేచికూర్చుని ఉత్తరాలు రాయలేనిస్థితిలో వున్నాను. నేను చెపుతూవుంటే, మా వదిన రాస్తోంది.

ఈ ఆస్పత్రి బాగుంటుంది. ఎప్పుడు పడితే అప్పుడు కాఫీ త్రాగవచ్చును. మనకి యిష్టమైన వస్తువులు అన్నీ తినవచ్చు. అన్నయ్య అస్తమానూ నా కిష్టమని కాడ్బరీ చాక్లెట్లు తెచ్చియిస్తూ వుంటాడు.

రేడియమ్ యిచ్చిన ముందురోజు తమాషా జరిగింది. సాయంత్రం కిటికీ లోంచి ఆకాశంవైపు చూస్తూ పడు కున్నాను. పావురాల గుంపులు గుంపులుగా ఎగురుతూ ఆకాశంలో పల్టీలుకొడుతున్నాయి. కిటికీలో హఠాత్తుగా రామచంద్రముఖం కనిపించింది. నేను కల అనుకున్నాను. ఆకాశంమీదనించి ఎలా వూడిపడ్డాడు! కాని కలకాదు. నిజంగానే రామచంద్ర రెండు నిమిషాల తర్వాత నా మంచందగ్గర ప్రత్యక్ష మయ్యాడు. చేతిలో ఎఱ్ఱని గులాబీలు. ఎంత సంతోష మైందో! నిన్ననే అతనుతిరుపతివెళ్ళాడు. నిన్ను కలుసుకుంటా నన్నాడు. తక్కిన విషయాలు మళ్లీ రాస్తా.

చిత్ర

## 5

విశాఖ

25-12-68

నిమ్మీకి,

మవ్విక్కడికి రాసిన ఉత్తరాలు అందాయి. థాంక్స్. అయితే నడిచి కొండకి వెళ్ళి వచ్చావా? ఎవ్వో వెం దావిని! నీలాంటి స్నేహితురాలు దొరకడం నా అదృష్టం.

హైదరాబాద్ నుంచి యీ వూరు వచ్చి పదిహేను రోజులైంది? నాజబ్బు యింకా పూర్తిగా నయమైపోలేదు. రోజూ ఇంజె క్షన్స్ తీసుకుంటున్నాను. చాలా ఖరీదైనవి. ఇవి కాన్సర్‌ని పూర్తిగా మాన్ప లేకపోయినా. కంట్రోలు చేస్తాయిట. పోనీలే. యిలా ఒక పది సంవత్సరాలు యీ మందులతో కంట్రోలు చేసాను. ఇంతట్లో ఎవరేనా కాన్సర్‌కి మందు కని పెట్టరంటావా? తప్పక పది సంవత్స రాలలో కాన్సర్‌కి మందు వస్తుంది. నా జబ్బు నయమవుతుంది.

మా ఇంటి గృహప్రవేశం అయింది. పూజ జరిగింది. పనివాళ్ళందరికీ భోజనాలు




పెట్టారు. చాలా సింపుల్‌గా జరిగి పోయింది. నేను బంతిపూలు దండలు గ్రుచ్చియిస్తే, వదిన గుమ్మాలకి కట్టింది' పచ్చటి మామిడితోరణాలు క్రింద రంగు రంగుల ముద్దబంతి పూలూ—గుమ్మాలు ఎంతో అందంగా వున్నాయి.

ప్రస్తుతం నేనూ. నాన్నగారూ ఇంటి ముందు తోట పెంచటానికి ప్రయత్ని స్తున్నాం.

నువ్వు మా ఇల్లుచూడటానికి రావూ? వేసంగి సెలవులు యివ్వగానే రా. నువ్వు వచ్చేసరికి ఎంత మంచి తోట పెంచుతానో చూడు: ముందంతా పూల మొక్కలూ. వెనక పెరట్లో కూరగాయలూ.

ఇంకేం రాయను? నా ఆరోగ్యం గురించి నువ్వేం బెంగపెట్టుకోకు. నేను బాగానే ఉన్నాను.

నా స్టూడెంట్ నా గురించి అస్తమానూ అడుగుతూ వుంటారా? నేను బాగున్నానని, వాళ్ళని ఎప్పుడూ తలుచుకుంటూ వుంటాననీ చెప్పు. బాగా చదివి, పరీక్షలలో మంచిమార్కులు తెచ్చుకోమని చెప్పు.

రామచంద్ర చాలా దిగులుగా కని పిస్తున్నాడా? నాకు ముల్లు గుచ్చుకున్నా అతను విలవిల లాడుతాడు. నువ్వు ధైర్యం చెప్పు. ఇప్పుడు నా కేమైందని అతను దిగులుపడటానికి? వుంటా.

ప్రేమతో

చిత్ర

## 6

విశాఖ

6-3-69

నిర్మల గారికి,

నా పేరు సావిత్రి. చిత్ర నాకు అక్క బదుచు.

రెండు రోజులనుంచి ఆలోచించి మీకి ఉత్తరం రాస్తున్నాను. మీరు బాధ పడతారు. కాని చిత్ర ప్రాణ స్నేహితురాలైన మీకు యీ విషయం రాయడం భావ్యమనిపించింది నాకు.


ఇంపాజిబుల్

● ఉపాధ్యాయునితో విద్యార్థి:

"సినిమా డైరెక్టర్లు, నిర్మాతలు, నటీనటుల పేర్ల వివరాలడిగితే చెప్పగలను గానీ; రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, మినిస్టర్ల పేర్లు చెత్పమంటే చెప్పలేను సార్...."

—వెలంపల్లి రవీంద్రనాధ్, అన్నమేడు.




చిత్ర ఇక లేదు. కాని చనిపోయిందని ఎలా రాయను? పువ్వులలో వర్షంలో తెల్ల మేఘాలలో నీలి ఆకాశంలో, వెన్నెల వెలుగులో చిత్ర కలిసిపోయింది. ప్రకృతిలో అందమైనది ఏది చూసినా చిత్ర కనిపిస్తుంది.

హైదరాబాద్‌లోనే మేము చిత్ర జీవిస్తుందన్న ఆశ వదిలేసుకున్నాం. "ఈమె రెండు నెలలకంటే ఎక్కువ బ్రతకదు" అని డాక్టర్లు చెప్పినపుడు, నేనూ, వాళ్ళన్నయ్యా ఎంతో ఏడ్చాం. చిత్రని చూసినప్పుడల్లా నాకు గుండె పగిలేలా దుఃఖం వచ్చేది. పెద్దవారు మా అత్తగారి, మామగారి పరిస్థితి మరీ అన్యాయం. కాని మాకెవ్వరికీ చిత్రముందు కన్నీళ్ళు పెట్టుకునే సాహసం లేదు. నిర్మలంగా నవ్వుతూ జీవితంమీద కొండంత ఆశతో వుండే తనదగ్గిర ఏడ్చి, మా దుఃఖభారం తగ్గించుకుని తన మనసు ఎలా కష్టపెట్టగలం!

చివరి నెలంతా చిత్ర మంచంమీద నించి దిగలేదు. మనిషి పూర్తిగా పుల్లలా అయిపోయింది. ఎంత సన్నగా అయిపోయిందో మీరు ఊహించుకోలేరు. ఇరవై నాలుగేళ్ళ అందమైన చిత్ర అలా

అస్థిపంజరంలా అయిపోతూవుంటే చూసే వాళ్ళకు గుండెకోతగా వుండేది. చివరికి తనకు దగ్గూ, జ్వరం. వెన్నులో విప రీతమైన నొప్పి వచ్చేవి. కాని మాతో చెపితే మాకు కష్టంకలుగుతుందని ఎంతో ఓర్చుకునేది.

ఆ రోజు మార్చి ఒకటి. ఉదయమే రామచంద్ర వచ్చాడు. ఆయన తెచ్చిన గులాబిపూలు అందుకుని ఆప్యాయంగా వాసనచూసి నాకు యిచ్చింది. తన గది నిండా గులాబీలు అలంకరించాను. రోజంతా చిత్రగదిలోనే కూర్చున్నాము. తన కిష్టమైన పాటలన్నీ పాడాను నేను. రామచంద్ర తన కిష్టమైన కవుల రచనలు చదివి వినిపించాడు. మామగారు భాగవతంలో పోతన పద్యాలు చదివారు. ఎప్పుడూ నోరువిప్పని మా అత్తగారు కూడా కూతురుకోసమని అధ్యాత్మ రామాయణ కీర్తనలు జ్ఞాపకంచేసుకుని పాడారు. చిత్రకి నిద్ర వస్తూంటే చివరకు రామచంద్ర లేచాడు. అతనిచేతిని తనచేతిలోకి తీసుకుని, నవ్వి, చిత్ర కళ్ళుమూసుకుంది. తర్వాత నిద్రపోయింది. మెల్లిగా మేము బయటికి వచ్చాం.

కాని ఆ నిద్ర దీర్ఘనిద్ర అనీ, యింక లేవదనీ, నవ్వదనీ అప్పుడు మాకు అని పించనే లేదు.

చిత్రకి జీవితంలో అన్నీ లభించాయి. జీవితంమీద ఎంతో ఆశ. కాని తన మర ణాన్ని ఎంత ధైర్యంతో చిరునవ్వుతో ఎదుర్కోగలిగింది! చిన్నచిన్న ఎదురు దెబ్బలు తగిలితే అనుకున్నవి జరక్క పోతే కోరుకున్న స్వల్పకోరికలు తీరక పోతే మనం వ్యధతో కుమిలిపోతాం. చిత్రకి పూర్తి జీవితమే జారిపోయింది. సుఖప్రదమైన వర్తమానం. బంగారం లాంటి భవిష్యత్తు. జీవితం మోసం చేసింది. కాని. చిరునవ్వుతో ఓడిపోగలిగే ధైర్యం ఎంత గొప్పది! చివరిరోజులలో చిత్రకి తెలుసు తను చనిపోతుందని. కాని ఒక్కనాడూ నిరాశతో ఏడవలేదు నిర్వికారంగా, నిర్విచారంగా హృదయం నిండా శాంతితో తనువు చాలించడం ఎంత తపస్సు చేస్తే లభించేవరం! ఆ మనస్థయిర్యం తను ఎక్కడినించి సంపా దించింది?

చిత్ర చనిపోయింది. మా అందరికి బాధే. కాని తను మరణించిన తీరు మా అందరి హృదయాలలో అనుకోకుండానే శాంతిని నింపింది. అందుకే చిత్ర చనిపో లేదు. ప్రకృతిలో కలిసిపోయింది.

పావిత్రి

★